



'రామాయణ'లోకాజల్..


# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :136 | శనివారం 17 మే 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695






రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు వేచి చూస్తున్నా..: ఎన్టీఆర్

# హైదరాబాద్‌లో విద్యుత్ స్మార్ట్ పోల్స్

- భూగర్భ విద్యుత్ లైన్లతో ఆధునికీకరణ
- సీఎం రేవంత్ దిశానిర్దేశం
- ఔటర్ రింగ్ రోడ్డులో సోలార్ విద్యుత్ కు ప్రణాళికలు
- ఆ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ ఉండకూడదు
- విద్యుత్ శాఖ సమీక్ష సమావేశంలో రేవంత్ సూచనలు



హైదరాబాద్,16 మే (కెరటం న్యూస్): నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడంలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు. సెక్రటేరియట్, నెక్లస్ రోడ్, కేబీఆర్ పార్క్ వంటి ప్రాముఖ్యమైన ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా స్మార్ట్ పోల్లను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇవి ప్రజలకు మెరుగైన సౌకర్యాల్ని అందించడంలో కీలకంగా ఉంటాయని పేర్కొన్నారు.

**సోలార్ విద్యుత్‌పై దృష్టి**

160 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి గల అవకాశాలను పరిశీలించాలని, ఫుట్‌పాత్‌లు మరియు డ్రెయినేజ్ ప్రాంతాల్లో ప్యానెల్ లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్‌ను అందించాలనే దిశగా ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు.

**ఫ్యూచర్ సిటీలో భూగర్భ విద్యుత్ వ్యవస్థ**

ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌లో విద్యుత్ లైన్లను పూర్తిగా భూగర్భంగా నిర్మించాలని సీఎం స్పష్టం చేశారు. పైగా, విద్యుత్ టవర్లు, లైన్‌లు, పోల్స్ ఎక్కడికీ బయట కనిపించకూడదన్నదే లక్ష్యంగా ఉండాలన్నారు. హై టెన్షన్ లైన్లను కూడా ఇతర ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**వృద్ధి చెందుతున్న విద్యుత్ అవసరాలు**

రాష్ట్రంలోని భారీ ప్రాజెక్టులు, నీటి పారుదల పథకాలు, రైల్వే మరియు మెట్రో వ్యవస్థల వల్ల విద్యుత్ అవసరం భారీగా పెరుగబోతోందని అధికారులు తెలిపారు. గత ఏడాదితో పోల్చితే ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ సుమారు 9.8% పెరిగింది. ప్రస్తుత విద్యుత్ గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లుగా ఉండగా, ఇది 2034-35 నాటికి 31,800 మెగావాట్లకు చేరుకునే అవకాశముందని అంచనా.

**డేటా సిటీ అభివృద్ధిపై దృష్టి**

హైదరాబాద్‌లో భవిష్యత్తులో డేటా సిటీ స్థాపన కోసం చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారు. కొత్తగా ఏర్పడే డేటా సెంటర్లు మరియు పారిశ్రామిక వాడల విద్యుత్ అవసరాల్ని పరిగణనలోకి తీసుకుంటూ, అవసరమైన సబ్‌స్టేషన్లను అభివృద్ధి చేయాలని సూచించారు. రీజనల్ రింగ్ రోడ్ పరిధిలో ఏర్పడనున్న శాటిలైట్ టౌన్షిప్‌లకు కూడా సరిపడే విద్యుత్ సరఫరా ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన అన్నారు.

**సేవలలో నిరంతరత**

జీరో కరెంట్ బిల్లులకు అర్హత కలిగినవారికి ప్రతి నెల ఈ సేవలు నిరంతరాయంగా అందాలనే ఉద్దేశంతో చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం కోరారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా ద్వారా వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా సేవలు అందించడమే



## ఏపీ ఆర్థికంగా పాకిస్తాన్ అయిపోతుంది..

బొత్స సంచలన వ్యాఖ్యలు

- సూపర్ సిక్స్ ఏమైంది
- సంపద సృష్టిస్తామని అన్నారు కదా.. ఇప్పుడు ఏమి అయ్యింది?..

2 లో

## సంతాపాలు కాదు సవాళ్లు విసిరే స్థాయికి ఎదిగాం

: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి





- పెహల్గం ఘటనపై తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి
- ఉగ్రవాదంపై యుద్ధం కొనసాగుతుంది - మోదీ నాయకత్వంపై కిషన్ రెడ్డి ప్రశంస
- పాక్ ఎయిర్ బేస్‌ల ధ్వంసం
- సింధు జలాల ఒప్పంద రద్దు వల్లే పాక్ ఉగ్ర మూలాలను కట్ చేశాం





## హరీష్‌రావు ఇంటికి కేటీఆర్

న్యూస్ డెస్క్,16 మే (కెరటం న్యూస్): కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తలెత్తాయని దీంతో బీఆర్ఎస్ లో మూడుముక్కలాట నడుస్తోందనే విమర్శలు ఇటీవల జోరుగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కేటీఆర్, హరీశ్ రావు,కవిత మధ్య భేదాభిప్రాయాలు మొదలయ్యాయని, వాటిని కేసీఆర్ కంట్రోల్ చేయలేకపోవడంతో ఎవరి దారి వారు చూసుకునే ప్రయత్నాల్లో ఉన్నానే విమర్శలను ప్రత్యర్థులు ప్రయోగిస్తున్నారు.

## నా మాటలు వక్రీకరించారు





- పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- బీఆర్ఎస్ పెద్దల పర్యవేక్షణలో పేడ్ క్యాంపెయిన్!
- వీడియోలను మార్ఫ్ చేసి ప్రచారం చేస్తున్నారు
- బీఆర్ఎస్ హయాంలో ఫైలు కదిలించాలంటే లంచాలు!
- బీఆర్ఎస్‌కు ప్రజల తీర్పే గుణపాఠం"

## ప్రతి గింజ కొంటాం

### రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు

మంత్రి పొన్నం ప్రభాకర్





న్యూస్ డెస్క్,16 మే (కెరటం న్యూస్): రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దని.. ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ధాన్యం కొనుగోళ్లపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్రవ్యాప్తంగా సన్న, దొడ్డ వడ్లు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు.

## పార్టీకి చెల్లి రాజీనామా చేస్తుందేమోనని భయం పట్టుకుంది..





- కమిషన్లకి కక్కుర్తి పడ్డది కేటీఆర్
- బీఆర్ఎస్ పార్టీది కమిషన్ల ప్రభుత్వం, కన్నీళ్లు తుడిచే ప్రభుత్వం మాది
- చెల్లి రేపో మాపో రాజీనామా చేస్తది

- మంత్రి సీతక్క

న్యూస్ డెస్క్,16 మే (కెరటం న్యూస్): కమిషన్లతో నడిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి సీతక్క ఆరోపించింది. కేటీఆర్ కు అధికారం పోయాక పిచ్చోడు అయిపోయాడు అంటూ మండిపడింది. చెల్లి రేపో మాపో రాజీనామా చేస్తదని తెలుస్తుంది అన్నారు. కమిషన్లకి కక్కుర్తి పడ్డది కేటీఆర్.. బీఆర్ఎస్ పార్టీది కమిషన్ల ప్రభుత్వం, కన్నీళు తుడిచే ప్రభుత్వం మాది అని ఆమె అన్నారు.

## పాకిస్తాన్‌లో ఇళ్లలోకి దూరెళ్లి కొడతాం..!





- పాకిస్తాన్ విషయంలో శాంతి వచనాలు పని చేయవు..

న్యూస్ డెస్క్,16 మే (కెరటం న్యూస్): పాకిస్తాన్ విషయంలో శాంతి వచనాలు పని చేయవు.. పాకిస్తాన్‌లో ఇళ్లలోకి దూరెళ్లి కొడతామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. విజయవాడలో నిర్వహించిన తిరంగా యాత్రలో పాల్గొన్నారు పవన్.. ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు జరిగిన ఈ ర్యాలీతో త్రివిధ దళాలకు మద్దతు తెలిపింది కూటమి ప్రభుత్వం.. జాతీయ జెండాలు చేతబట్టి.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, పలువురు ఏపీ మంత్రులు, కూటమి నేతలు పాల్గొన్నారు..

## ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను కేంద్ర ప్రభుత్వం అంతం చేస్తుంది..





## దాతృత్వం చాటుకున్న ఎంపీ రవిచంద్ర

హైదరాబాద్ బ్యూరో,16 మే (కెరటం న్యూస్): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన విశాల హృదయాన్ని,దయాగుణాన్ని, దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు.బతుకుదెరువు కోసం పొట్ట చేతబట్టుకుని ఉన్న ఊరు వదిలి గల్ఫ్ బాట పట్టిన నల్లగొండ జిల్లాకు చెందిన ఒక వ్యక్తి అక్కడ అకాల మృత్యువుకు లోనయ్యారు.అతని మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకువచ్చే స్థోమత లేక కుటుంబ సభ్యులు ఎంపీ రవిచంద్రను సంప్రదించడంతో ఆయన వెంటనే స్పందించి అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.మరిన్ని వివరాల్లోకి వెళితే... నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన శ్రీరాములు బతుకుదెరువు కోసం సౌదీ అరేబియా వెళ్లారు.ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన రియాద్ లోని ఒక ఆస్పత్రిలో చేరి వైద్య సేవలు పొందుతూనే తుది శ్వాస విడిచారు.విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో శ్రీరాములు మృతదేహాన్ని స్వస్థలానికి తెప్పించడం ఎలాగో,ఎవరిని కలవాలో,అందుకు ఎంత ఖర్చవుతుందో తెలియక, ఆర్థిక స్థోమత లేక దిక్కుతోచని పరిస్థితుల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకుల సాయంతో ఎంపీ వద్దిరాజు రవిచంద్రను సంప్రదించడం జరిగింది.ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి వారిని ఓదార్చి మనోధైర్యాన్నిస్తూ, అందుకు అవసరమైన అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ తగు ఏర్పాట్లు చేశారు.ఇందుకు గాను ఖర్చైన సుమారు 3 లక్షలు రూపాయలను ఎంపీ రవిచంద్ర భరించారు.దీంతో మృతదేహం విమానంలో హైదరాబాద్ ,ఆ తర్వాత బుధవారం రాత్రి స్వస్థలం వెలిమినేడు చేరింది.శ్రీరాములు కుటుంబ, సభ్యులు, బంధుమిత్రులు,స్థానికులు ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## ఆపరేషన్ సిందూర్ జస్ట్ ట్రైలర్ మాత్రమే ముందుంది అసలు సినిమా

ప్రపంచానికి భారత్ సత్తా ఏంటో చూపించామని కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అన్నారు. గుజరాత్లోని భుజ్ ఎయిర్బేసు శుక్రవారం సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ... పాకిస్థాన్ పై భారత్ విజయానికి భుజ్ ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని.. మన వాయుసేన అసమాన పరాక్రమం చూపిందని కొనియాడారు. సరిహద్దు దాటకుండానే పాక్ లోని

టార్గెట్లను ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ట్రైలర్ మాత్రమే చూపామని, తోక జాడిస్తే అసలు సినిమా చూపిస్తామని పాక్ ను హెచ్చ రించారు. కాగా, పాకిస్థాన్.. భుజ్ ఎయిర్బస్ ను లక్ష్యంగా చేసుకుందని, క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసిందని.. వీటిన్నింటినీ భారత వాయుసేన తిప్పికొట్టిం దని రాజ్ నాథ్ సింగ్ వెల్లడించారు. మన భూభాగంపై ఎలాంటి నష్టం జరగకుండానే సైన్యం అడ్డుకుందని తెలిపారు. భారత వాయుసేన.. పాక్ వైమానిక స్థావరా లను ధ్వంసం చేయడం, అలాగే మౌలిక సదుపాయా లను నాశనం చేసిందని పేర్కొన్నారు.

పాకు సాయం అంటే ఉగ్రవాదులకు సాయం చేసినట్లే.. భారత్ పై ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న పాకిస్థాన్కు

2.1 బిలియన్ డాలర్ల బెయిలెట్ను పునఃపరిశీలించా లని అంతర్జాతీయ తీయద్రవ్య ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్)ను కేంద్ర రక్షణమంత్రి కోరారు. ప్రస్తుతం ఐఎంఎఫ్ రెండు విడత లగా 2.1 బిలియన్ల సాయం చేస్తోంది. ఆ సాయాన్నినిలి పివేయాలని విజ్ఞప్తి చేశారు. పాకిస్థాన్కు సాయం చేస్తే పరోక్షంగా ఉగ్రవాదానికి నిధులిచ్చినట్లే అవుతుందని తెలిపారు. పాకిస్థాన్కు ఇచ్చే ఏదైనా ఆర్థిక సహాయం అది ఉగ్రవాదానికేనని.. దీంతో ఐఎంఎఫ్ తన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు.

## నా మాటలు వక్రీకరించారు - పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు

తన వ్యాఖ్యలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తీవ్రంగా మండిపడ్డారు. గత ప్రభుత్వంలో మంత్రులు పనిచేసేందుకు లంచాలు తీసుకునే పరిస్థితి ఉండేదని తన వ్యాఖ్యలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై గనుక అన్వయించబడ్డట్లయితే, అది సత్యానికి పూర్తిగా విరుద్ధమని ఆమె స్పష్టం చేశారు.

సోషల్ మీడియాలో తమ మాటల్ని ఎడిట్ చేసి, కొంత భాగాన్ని కోసి, కావాలనే తప్పుదిశగా చూపించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. "బీఆర్ఎస్ నేతలు తమ పెయిడ్ క్యాంపెయిన్ టీమ్ ద్వారా నన్ను, మా ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు," అని మండిపడ్డారు.

సోషల్ మీడియాలో మార్ఫింగ్ వీడియోల వాడకం

తన వ్యాఖ్యలపై ప్రచారమవుతున్న వీడియోలో అసలైన భావం లేకుండా, దుష్ప్రచారానికి వేదికగా మలిచారని మంత్రి పేర్కొన్నారు. "నాకు వ్యతిరేకంగా ఉద్దేశపూర్వకంగా ఎడిట్ చేసిన వీడియోలు వైరల్ చేస్తున్నారు. %ఝుఎఅఅవ్% లో చిచ్చుపెట్టేలా ప్రయత్నిస్తున్నారు. కాని ఇది అంత ఈజీ కాదు," అన్నారు సురేఖ.

బీఆర్ఎస్ పాలనపై విమర్శలు

తన వ్యాఖ్యల్లో స్పష్టంగా గత బీఆర్ఎస్ మంత్రుల అవినీతి కార్యకలాపాలను మాత్రమే ఉద్దేశించానని, ప్రస్తుత కాంగ్రెస్ మంత్రులపై ఎలాంటి ఆరోపణలు చేయలేదని ఆమె స్పష్టం చేశారు. "బీఆర్ఎస్ హయాంలో డబ్బు ఇవ్వకపోతే ఫైళ్లు కదలేవన్న నమ్మకం ప్రజల్లో ఏర్పడింది. అదే సమయంలో, మా ప్రభుత్వంలో పారదర్శకత, పనితీరు ముందు వరసలో ఉంటాయి," అని అన్నారు.

దళిత బంధు, మిషన్ కాకతీయపై ఆరోపణలు

బీఆర్ఎస్ హయాంలో అవినీతి ఎలా జరిగిందో ప్రజలు గమనించారని, అప్పటి దళిత బంధు, మిషన్ కాకతీయ పథకాల్లో భారీగా కమిషన్లు తీసుకున్నట్టు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా వెల్లడించారని ఆమె గుర్తుచేశారు. "మిషన్ కాకతీయను కమిషన్ కాకతీయగా వ్యవహరించిన అనేక ఉదాహరణలు ఉన్నాయి," అన్నారు.

బీఆర్ఎస్కు ప్రజల తీర్పే గుణపాఠం

బీఆర్ఎస్ విధానాల పట్ల ప్రజలు విసిగి పోయి గట్టి బుద్ధి చెప్పారని, అయినప్పటికీ ఆ పార్టీ మార్పు చెందకుండా తప్పుడు ప్రచారాలు కొనసాగిస్తున్నదని మంత్రి సురేఖ విమర్శించారు. "ఇలా వక్రీకరణలు చేస్తూ కొనసాగితే, ప్రజలే బీఆర్ఎస్ను పూర్తిగా తిరస్కరిస్తారు," అని హెచ్చరించారు.

## భారత్లో క్లీన్ ఎనర్జీ విప్లవం..

భారత్లో క్లీన్ఎనర్జీ విప్లవం రాబోతోందని .. దానికి ఏపీ నాంది పలుకుతోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. భవిష్యత్తు ఆశలు, ఆకాంక్షలకు వారధిగా రెన్యువబుల్ ఎనర్జీ కాంప్లెక్స్ ఉంటుందన్నారు. రెన్యువబుల్ ఎనర్జీ పరిశ్రమ మాత్రమే కాదు ఒక ఉద్యమం అన్నారు. అనంతపురం జిల్లా బేతేపల్లిలో సోలార్ ప్లాంట్కు నేడు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. దేశంలో అతిపెద్ద రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్గా బేతేపల్లి సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు రూ.22 వేల కోట్లతో ప్రాజెక్ట్ నిర్మాణం జరగనుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక టార్గెట్ పెడితే తాము సీరియస్ గా తీసుకుంటామని అన్నారు. అందులో భాగంగానే దావోస్లో గ్రీన్ఎనర్జీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల రాబోయే రోజుల్లో మనకు విద్యుత్ చార్జీలు తగ్గుతాయన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఒక్క మెగా వాట్ కూడా రాలేదన్నారు. అనంతపురానికి తాము కియా మోటార్ల పరిశ్రమను వచ్చామన్నారు. ఇటువంటి కొత్త ప్రాజెక్టులు తీసుకువచ్చి కరెంటు చార్జీలు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఒకే రాష్ట్రం, ఒకటే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ నినాదంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కర్నూలు లో హైకోర్టు బెంచిని తీసుకొస్తామని.. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని పిలుస్తామని అన్నారు. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి బ్రాండ్లు తనకు లేవని.. చంద్రబాబు మాత్రమే ఏపీకి బ్రాండ్ అని తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ దావుస్ లో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ ప్రాజెక్టు ఇక్కడ వచ్చిందన్నారు. దీని ద్వారా యువతకు పెద్ద ఎత్తున కల్పన జరుగుతుందన్నారు. రైతులకు కౌలు ద్వారా మేలు జరుగుతుందని అన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో 77 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టులు తీసుకొచ్చామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టును కూడా తీసుకురాలేకపోయింద ని ఆరోపించారు. రాయలసీమ ప్రాంతం సోలార్ విద్యుత్తుకు అనువైనది అని తెలిపారు. ఈ ప్రభుత్వం పై నమ్మకంతో గతంలో వెళ్లిపోయిన వారు కూడా తిరిగి పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు.

## హరీష్‌రావు ఇంటికి కేటీఆర్

న్యూస్ డెస్క్,16 మే (కెరటం న్యూస్): కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తలెత్తాయని దీంతో బీఆర్ఎస్లో మూడుముక్కలాట నడుస్తోందనే విమర్శలు ఇటీవల జోరుగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కేటీఆర్, హరీశ్ రావు, కవిత మధ్య భేదాభిప్రాయాలు మొదలయ్యాయని, వాటిని కేసీఆర్ కంట్రోల్ చేయలేకపోవడంతో ఎవరి దారి వారు చూసుకునే ప్రయత్నాల్లో ఉన్నానే విమర్శలను ప్రత్యర్థులు ప్రయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్లో కేసీఆర్ తర్వాత టాప్ లీడర్లుగా ఉన్న కేటీఆర్, హరీశ్ రావు భేటీ కావడం రాజకీయంగా సెన్సేషన్గా మారింది. హైదరాబాద్ కోకాపేటలోని హరీశ్ రావు నివాసానికి కేటీఆర్ వెళ్లారు. సుమారు 2 గంటల పాటు హరీశ్ రావుతో సమావేశమయ్యారు. ఈ సుదీర్ఘ భేటీలో రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు బీఆర్ఎస్ భవిష్యత్ కార్యాచరణ, ప్రస్తుత పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే హరీశ్ రావు తండ్రి ఆరోగ్య పరిస్థితి గురించి కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న హరీశ్ రావు తండ్రి ఇటీవల ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటికి వచ్చారు. ఈ క్రమంలో హరీశ్ రావు ఇంటికి కేటీఆర్ వచ్చినట్లు తెలుస్తున్నది.

## పాకిస్తాన్‌లో ఇళ్లలోకి దూరెళ్లి కొడతాం..!

### పాకిస్తాన్ విషయంలో శాంతి వచనాలు పని చేయవు..

న్యూస్ డెస్క్,16 మే (కెరటం న్యూస్): పాకిస్తాన్ విషయంలో శాంతి వచనాలు పని చేయవు.. పాకిస్తాన్లో ఇళ్లలోకి దూరెళ్లి కొడతామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. విజయవాడలో నిర్వహించిన తిరంగా యాత్రలో పాల్గొన్నారు పవన్.. ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు జరిగిన ఈ ర్యాలీతో త్రివిధ దళాలకు మద్దతు తెలిపింది కూటమి ప్రభుత్వం.. జాతీయ జెండాలు చేతబట్టి.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, పలువురు ఏపీ మంత్రులు, కూటమి నేతలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. తిరంగా యాత్రకు విజయవాడలో మద్దతు తెలుపుతున్న ప్రతీ ఒక్కరికీ నమస్కారాలు.. దేశ విభజన జరిగినప్పటి నుంచి ప్రశాంతత చూడలేదు.. అభివృద్ధి చెందుతున్న మన దేశాన్ని వెనక్కి నెట్టాలనే ప్రయత్నాలు చూశాం అన్నారు.

కసబ్ లాంటి వారు 72 గంటలు ఎలాంటి దాడులు చేశారు తెలుసు.. గోకుల్ ఛాట్, లుంబినీ పార్క్, జామా మసీదు పేలుళ్లలో ఉగ్రవాదుల హస్తం ఉన్న ఘటనలు చూశామన్నారు పవన్ కల్యాణ్.. జమ్ము కశ్మీర్, రాజస్థాన్, హర్యానాలలో మనకు ఉన్నంత ప్రశాంతత ఉండదు.. అనునిత్యం సైనికులు మనల్ని కాపాడుతున్నారు.. అందుకే సైనికులకు మన ఉన్నాం అనే ధైర్యం ఇవ్వాలన్నారు.. సెక్యులరిజం పేరిట సూడో సెక్యులరిస్టులు వ్యాఖ్యలు చేస్తే.. ఏ స్థాయి వ్యక్తులైనా సమాధానం చెప్పాలన్నారు పవన్.. ఇక, మురళీ నాయక్ భారత్ మాతాకీ జై అని మాత్రమే చెప్పాడు.. అంటూ.. వీరజవాన్ మురళీనాయక్‌కు నివాళు లర్పించారు.. సినిమాలు రావచ్చు. పోవచ్చు బాలీవుట్, టాలీవుడ్ హీరోలు మాట్లాడటం లేదంటే.. వాళ్లు జస్ట్ ఎంటర్‌టైనర్స్ మాత్రమే అని వ్యాఖ్యానించారు.. సెలబ్రిటీల నుంచి దేశభక్తి ఆశించవద్దు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.. మురళీ నాయక్ ఆత్మకు శాంతి కలగాలి.. ప్రధాని మోడీకి మద్దతుగా ఉంటామని ప్రకటించారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

## పార్టీకి చెల్లి రాజీనామా చేస్తుందేమోనని భయం పట్టుకుంది..

న్యూస్ డెస్క్,16 మే (కెరటం న్యూస్): కమిషన్లతో నడిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి సీతక్క ఆరోపించింది. కేటీఆర్ కు అధికారం పోయాక పిచ్చోడు అయిపోయాడు అంటూ మండిపడింది. చెల్లి రేపో మాపో రాజీనామా చేస్తదని తెలుస్తుంది అన్నారు. కమిషన్లకి కక్కుర్తి పడ్డది కేటీఆర్.. బీఆర్ఎస్ పార్టీది కమిషన్ల ప్రభుత్వం, కన్నీళ్లు తుడిచే ప్రభుత్వం మాది అని ఆమె అన్నారు. ఇక, సుందరిమణుల్లో ఒకరికో ఒక్క అమ్మాయి అలా చేస్తే దాన్ని ప్రభుత్వానికి అంట గట్టడం అవివేకం, దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేసింది. కేటీఆర్ అబద్ధాలు చెప్పి కాలం వెల్లదిస్తున్నారు..గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో భూములు మారిపోయాయని మంత్రి సీతక్క పేర్కొనింది.

అయితే, ధరణిలో మోఖ మీద ఉన్న రైతులకు కాకుండా వేరే వాళ్ళకి భూములు పట్టాలు చేశారని సీతక్క అన్నారు. భూమి న్యాయంగా ఎవ్వరికి దక్కాలో వారికే దక్కేందుకు తీసుకొచ్చిందే భూ భారతి లక్ష్యం.. భూ స్వాములకు తిరిగి భూములు తీసుకోవడం కోసం ధరణి పని చేసింది.. జూన్ 2వ తేదీ నుంచి రైతుల కనీళ్లు తుడిచేది భూ భారతి అమలు చేస్తున్నాం.. ఇక, రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు.. ఐటిడిఎల పరిధిలో ఉన్న వాళ్ళకు స్పెషల్ గా ఇండ్లు ఇస్తాం.. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే ఇందిరమ్మ ఇండ్లు.. ప్రజా ప్రతినిధులు అర్హత లేని వారు ఉంటే చెప్పండి తొలగించడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ లిస్టులో రాకపోతే తరువాత వచ్చే లిస్టులో ఉంటదని మంత్రి సీతక్క వెల్లడించింది.

ఇక, భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా రెండో విడత పెంచికల్ పెట్ లో నిర్వహించడం జరుగుతుందని మంత్రి సీతక్క అన్నారు. 12 ఏళ్ల నుంచి ఎదుర్కొంటున్న చిక్కు ముడులను తీయడానికి భూ భారతి చట్టం తీసుకొచ్చాం.. కాస్తూ కాలం తీసేయడంతో రైతులు ఆత్మహత్యలు, అధికారులపై దాడులు జరిగాయి.. కేసీఆర్ మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాహుల్ గాంధీ కూడా ధరణిని తీసేస్తామని అన్నారు.. రైతు హక్కులు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.. పోడు చేస్తున్న రైతులకు గిరి వికాసం క్రింద సోలార్ ను అందించి భూమి సస్యశ్యామలం చేయాలని కోరారు.. ప్రతి నియోజకవర్గంలో3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం.. ఐటిడిఏ నుంచి కూడా ఆదివాసులకు అందించేందుకు చర్యలు చేపట్టాం.. ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు రైతులకు సహకరించాలి, ఎలాటి ఇబ్బందులు పెట్టొదని పేర్కొన్నారు. కొత్త అడవిని కొట్టవద్దు. దాని కోసం అవగాహన కల్పిస్తామని సీతక్క చెప్పుకొచ్చారు.

## ఆర్థికంగా ఏపీ.. పాకిస్తాన్ అయిపోతుంది.. బొత్స సంచలన వ్యాఖ్యలు

న్యూస్ డెస్క్,16 మే (కెరటం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా.. పాకిస్తాన్ అయిపోతుంది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. సంపద సృష్టిస్తామని అన్నారు కదా.. ఇప్పుడు ఏమి అయ్యింది? అని ప్రశ్నించారు.. ఇక, వరి ధాన్యం సేకరించడంలో ప్రభుత్వం ఫెయిల్ అని ఫైర్ అయ్యారు.. ఏడాదిగా ప్రభుత్వం హనిమూన్ చేసింది.. ఇచ్చిన ఒక మాట కూడ నిలబెట్టుకోలేదు.. సూపర్ సిక్స్ ఏం అయ్యింది..? అని నిలదీశారు.. అయితే, ప్రతి పక్షంగా ప్రభుత్వం మెడలు వంచి ఒత్తిడి తెస్తాం అన్నారు.. ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించకపోవడానికి మీరు ఎవరు? 40 శాతం ప్రజలు మాకు ఓటు వేశారన్నారు.. మరోవైపు.. ఎక్కడ చూసిన అవినీతి కనిపిస్తుంది.. రైతుల సమస్యల పట్ల వైసీపీ క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తుంది.. జగన్ కూడా రైతులు దగ్గరకు వస్తారు.. ఆక్వా ,పొగాకు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు.

జూన్‌లోపు మండల స్థాయి, జులై లోపు మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాం.. జూన్ 1 నుంచి 50 రోజులు లోపు ఐదు జిల్లా పార్టీ సమావేశాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాం అన్నారు బొత్స.. ఇక, సీజ్ ద షిప్ అన్నారు.. అదంతా ఆమ్యామ్యా అయిపోయిందా? అని సెటైర్లు వేశారు.. ఒక్క గింజ కూడా బయటకు వెళ్లదు అన్నారు.. మరి ఏమైంది అని ప్రశ్నించారు. ఇక, ఎకరం 99 పైసలు ఇవ్వడం దేశంలో ఎక్కడైనా ఉందా..?పోలీసులతో ప్రభుత్వాలు నడుపుతానంటే కలకలం జరగదు.. మీరు ఏ విచారణ అయిన చేసుకోండి.. నీతి నిజాయితీగా చేసుకోండి అని సూచించారు.. ధాన్యం కొనుగోలు విషయంలో సివిల్ సప్లై మంత్రి చెప్తున్న మాటలు బూటకం అన్నారు.. జిల్లా నుంచి గెలిచి డిప్యూటీ సీఎం అవ్వడం పవన్ కల్యాణ్ అదృష్టంగా పేర్కొన్న ఆయన.. పవన్ కల్యాణ్ రైతులు దగ్గరకి రాకపోవడం రైతులు దురదృష్టకరం అన్నారు.. మీ తాబేదారులు కి బకాయిలు ఇచ్చుకో మాకు అభ్యంతరం లేదు.. కేంద్రంలో మీ ప్రభుత్వమే ఉంది కదా.. చిత్త శుద్ధి లేదా? అని నిలదీశారు.. సో కాల్డ్ కేంద్ర మంత్రి ఉద్దానం కి ఏమి చేశాడు? అని ప్రశ్నించారు. సీపీఎస్ రద్దు అన్నారు.. ఏం అయ్యింది.. ఉద్యోగులు ప్రభుత్వాన్ని అడుగుతున్నారు అని వ్యాఖ్యానించారు ఎమ్మెల్యే బొత్స సత్యనారాయణ..

## సంతాపాలు కాదు, సవాళ్లు విసిరే స్థాయికి ఎదిగాం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

న్యూస్ డెస్క్,16 మే (కెరటం న్యూస్): ఆపరేషన్ సిందూర్ పై కీలక వ్యాఖ్యలు చేశారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. గత నెల 22 న పెహల్గం ఘటనను ప్రపంచం మొత్తం చూసిందని.. పెహల్గం ఘటన మానవత్వానికే సవాళ్లుగా నిలిచిందని అన్నారు. పిల్లల ముందే తండ్రిని, భార్యల ముందే భర్తలను అతికిరాతంగా, పాశవికంగా కాల్చి చంపడం ప్రపంచంలోనే మొదటిదని అన్నారు కిషన్ రెడ్డి. మానవ సమాజానికి సవాళ్లుగా మారుతున్న ఉగ్రవాదాన్ని వదిలిపెట్టేది లేదని మోడీ చెప్పారని అన్నారు.సంతాపాలు కాదు, సవాళ్లు విసిరే స్థాయికి ఎదిగామని అన్నారు.

మే 6 ఆపరేషన్ సింధూర్ పేరుతో 9 ఉగ్రవాదుల స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేయడం జరిగిందని.. టార్గెట్ చేసిన ఉగ్రవాద స్థావరాలను మాత్రమే పేల్చడం జరిగిందని అన్నారు.జన సమూహం ఎక్కువగా ఉండటంతో రెండు ఉగ్రవాద స్థావరాలను వదిలిపెట్టడం జరిగిందని వెల్లడించారు కిషన్ రెడ్డి. ఎక్కడ కూడా ప్రజలకు విఘాతం కలగకుండా ఆపరేషన్ సింధూర్ ను సక్సెస్ చేయడం ప్రపంచ చరిత్రలో మొదటిదని అన్నారు.

ఉగ్రవాద కార్యక్రమాలకు ఆనాదిగా భారత్ బాలవుతూ వస్తుందని.. ఒక్క కాశ్మీర్ లోనే 46 వేల మంది భారతీయులు ఉగ్రవాదానికి బలయ్యారని అన్నారు. హైదరాబాద్ లో చాలా చోట్లా బాంబ్ దాడులు చేశారని.. ఉగ్ర దాడుల్లో ప్రాణాలు పోతే క్యాండిల్ ర్యాలీలు, సంతాప ప్రకటనలకు మాత్రమే పరిమితం అయ్యేవాళ్ళమని, నేడు మోడీ సారథ్యంలో బ్రహ్మోస్ క్షిపణులతో ఉగ్ర వాదులకు సవాళ్లు విసురుతున్నామని అన్నారు కిషన్ రెడ్డి.

2019 లో పుల్వామా ఘటనలో 40 మంది భారత సైనికులను హతమార్చారని.. ప్రతీకారంగా జైషే మహమ్మద్ హెడ్ క్వార్టర్ పై ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. పెహల్గం ఘటనకు ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ తో 9 ఉగ్ర స్థావరాలతో పాటు, %×ూ×% నెట్వర్క్ ను పూర్తిగా ధ్వంసం చేశామని.. పాకిస్థాన్ ఎయిర్ బేస్ లను భారత్ సైన్యం చాకచక్యంగా ధ్వంసం చేశాయని అన్నారు. భారత్ పై దాడి చేస్తే ప్రతి దాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సింధూర్ తో రుజువు చేశామని అన్నారు కిషన్ రెడ్డి.

పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదుల ఆర్థిక మూలాలను ధ్వంసం చేసేందుకు 1960 సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం జరిగిందని.. సింధూ జలాల్లో చుక్క నీరు పాకిస్తాన్ కు అందకుండా కఠినమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ లో భారత సైన్యం కాంధార్, పుల్వామా సూత్రధారులను మట్టుపెట్టామని అన్నారు. పాకిస్తాన్ దిక్కుతోచని స్థితిలో తప్పుడు ప్రచారాలు చేస్తోందని అన్నారు కిషన్ రెడ్డి.

## ప్రతి గింజ కొంటాం రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు..: మంత్రి పొన్నం ప్రభాకర్

న్యూస్ డెస్క్,16 మే (కెరటం న్యూస్): రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దని.. ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ధాన్యం కొనుగోళ్లపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్రవ్యాప్తంగా సన్న, దొడ్డు వడ్లు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు.

అధిక తూకం లేకుండా, ధాన్యం తరలింపుకు రవాణా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పేమెంట్ ఆలస్యం లేకుండా వెంటవెంటనే రైతుల అకౌంట్లో పడేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులకు ఇబ్బంది కలిగితే సంబంధిత టోల్ ఫ్రీ నెంబర్కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామన్నారు. పంటలు ఎండిపోకుండా విద్యుత్, నీటి సరఫరా చేశామని.. మాది రైతుల ప్రభుత్వమని పేర్కొన్నారు.

## ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను కేంద్ర ప్రభుత్వం అంతం చేస్తుంది..

న్యూస్ డెస్క్,16 మే (కెరటం న్యూస్): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో జరుగుతున్న సీపీఐ మండల మహాసభలల్లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి, ఉగ్రవాదులను అంతం చేయడం ప్రపంచశాంతికి శుభ పరిణామం అన్నారు. నక్సలైట్లు శాంతి చర్చలకు సిద్ధమన్న చర్చించకుండా కక్ష ధోరణి వైఖరితో కేంద్ర ప్రభుత్వం, అమిత్ షా వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను అంతం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దారుణం అన్నారు. ఇప్పటికే వందల మంది మావోయిస్టులను చంపడం రాజ్యాంగ విరుద్ధం.. అమిత్ షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు.. వామపక్ష పార్టీలన్నీ ఖగర్ ఆపరేషన్ ను తీవ్రంగా ఖండిస్తున్నాయి.. నక్సలైట్లతో ప్రధాని మోడీ, అమిత్ షా శాంతి చర్చలకు సిద్ధం కావాలి అని చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.

అయితే, కొత్త ఆసుపత్రి నిర్మాణం పేరుతో ఇప్పుడు కొనసాగుతున్న హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రి భవనాన్ని కూల్చివేయద్దు అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంత వరప్రదాయాన్ని గౌరవెల్లి ప్రాజెక్టును గత బీఆర్ఎస్ కాలంలో కేసీఆర్ పూర్తి చేయలేదు అని ఆరోపించారు. ఇప్పుడు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా రెండేళ్లు గడుస్తున్నప్పటికీ 437 కోట్ల రూపాయలు తీసుకువచ్చాను అంటున్నాడు కానీ ప్రాజెక్టు పనులు మాత్రం పూర్తి కావడం లేదని విమర్శలు గుప్పించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయాలనే డిమాండ్ తో సీపీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తామని చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## మేం ఎవరి జోలికి రాము.. మా జోలికి వస్తే తరిమి కొడుతాం..

### చంద్రబాబు సీరియస్ వార్నింగ్..

న్యూస్ డెస్క్,16 మే (కెరటం న్యూస్): మేం ఎవరి జోలికి రాము.. మా జోలికి వస్తే తరిమి కొడుతామని హెచ్చరించారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఉగ్రవాదంపై పోరాడే ఏకైక నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీయే అన్నారు.. విజయవాడలో నిర్వహించిన తిరంగా యాత్రలో పాల్గొన్నారు పవన్.. ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు జరిగిన ఈ ర్యాలీతో త్రివిధ దళాలకు మద్దతు తెలిపింది కూటమి ప్రభుత్వం.. జాతీయ జెండాలు చేతబట్టి.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, పలువురు ఏపీ మంత్రులు, కూటమి నేతలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఈ ర్యాలికి నాతో వచ్చారు.. 16, 17, 18 తేదీల్లో తిరంగా యాత్రకి ప్రజలే శ్రీకారం చుట్టారు.. ఇది ప్రజా ఉద్యమం.. ఉగ్రవాదంపై పోరాడిన సైనికులకు సెల్యూట్ అన్నారు..

జాతీయ జెండా చూడగానే అత్యంత ఉత్సాహం.. జాతీయ జెండా రూపొందించిన పింగళి వెంకయ్య కృష్ణాజిల్లాకి చెందిన వారే అని గుర్తుచేశారు చంద్రబాబు.. గుర్తింపు కలిగిన ఏకైక జెండా భారతీయ జెండా.. పెహల్గామ్ అనగానే మనం ఖబడ్దార్ జాగ్రత్త అని హెచ్చరిస్తాం.. ప్రధాని మోడీ ఆడబిడ్డల నుదుట తిలకం తీసేసిన ఉగ్రవాది ఉండకూడదని ఆపరేషన్ సిందూర్ చేపట్టారు.. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్నది ఉగ్రవాదం.. ఉగ్రవాదంపై పోరాడే ఏకైక నాయకుడు ప్రధాని మోడీ అన్నారు.. జాతీయ జెండా కట్టుకుని మరణించిన అమరజీవి మురళీ నాయక్.. మురళీ నాయక్ అమర్ రహే.. అంటూ నినాదాలు చేశారు.. బోర్డర్‌లో మన సైనికులు పోరాడుతున్నారు.. మనం మద్దతిస్తున్నాం అన్నారు.. ప్రధాని మోడీ సంకల్పం ప్రపంచంలో ఉగ్రవాదులు ఎక్కడ దక్కున్నా అంతమొందించడం అని స్పష్టం చేశారు.. ప్రతీ ఒక్కరూ అవసరమైతే ఎలాంటి త్యాగానికైనా సిద్ధమవ్వాలి.. సరైన



నిర్ణయం సరైన సమయంలో తీసుకునే నాయకుడు నరేంద్ర మోడీయే అన్నారు.. 2045 నాటికి ప్రపంచంలోనే నంబర్ 1గా భారతదేశం అవుతుంది.. భారతదేశం నంబర్ 1 అవ్వాలంటే.. అందరం కలిసి పని చేయాలి.. జాతి పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు.. ఆపరేషన్ సిందూర్ లాంటి కార్యక్రమాలు చాలా అవసరం.. ప్రపంచ ఉగ్రవాదులు అందరూ ఆపరేషన్ సిందూర్‌ను గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

## రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం

**నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

**కార్యనిర్వాహక అధ్యక్షులు దీపక్ చౌదరి**

**నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం**



ఖమ్మం టౌన్,16 మే (కెరటం న్యూస్): రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ నేతలతో జై భీం జై బాపు జై సంవిధాన్ పై 2వ పట్టణ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జై బాపు జై భీమ్ జై సంవీధాన్ ప్రోగ్రామ్ ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయా డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులకు సూచించారు.కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న దాడిని ప్రజలకు వివరించాలన్నారు.బీజేపీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగ బద్ధ సంస్థలను ఎలా నిర్వీర్యం చేస్తుందో ప్రజలకు వివరించాలన్నారు. కరపత్రాల రూపంలో గోడపత్రిక రూపంలో జై భీం జై బాపు జై సంవిధాన్ ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిద్దుకురి వెంకటేశ్వర్లు పైడిపల్లి రోహిణి సత్యనారాయణ రాపర్తి శరత్ 13 డివిజన్లో అధ్యక్షులు పోటీ చేసినటువంటి అభ్యర్థులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ బండి మాధవరం ఏలూరు రవికుమార్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటిముక్కల నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ మార్గదర్శకుడు మారోజు వీరన్న

**భూక్య ఉపేంద్ర బాయి**



ఖమ్మం టౌన్,16 మే (కెరటం న్యూస్): తన నూతన ఆలోచనల మేరకు భారతదేశం లో సమ సమాజం కోసం మార్గదర్శకత్వం వహించిన అమరుడు మారోజు వీరన్న అని వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి కొనియాడారు. శుక్రవారం నల్గొండ జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం లో మారోజు వీరన్న 26వ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మారోజు వీరన్న విగ్రహానికి పూలమాలలు వేసి , నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మారోజు వీరన్న కారణంగానే విప్లవోద్యమాలలో నూతన వరవడి, లాల్ నీల్ స్నేహ సంబంధాలలో మార్పులు వచ్చాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మారోజు వీరన్న సతీమణి చైతన్య , కుమార్తె దిశా , సృజన ,సామాజిక కార్యకర్త లలిత వీర చారి , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , వీర నారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు కే. విజయ , జిల్లా అధికార ప్రతినిధి త్రివేణి , గౌరవ అధ్యక్షురాలు లక్ష్మి , కార్యదర్శి ప్రమీల , జాయింట్ సెక్రటరీ సరోజిని , సలహాదారులు వీరన్న నాయక్ , రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా మహిళలకు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి

**బీఆర్ఎస్ మహిళా విభాగం నేత ఉబ్బలపల్లి నిరోషా డిమాండ్**



ఖమ్మం లీగల్,,16 మే (కెరటం న్యూస్): అందాల పోటీల పేరుతో తెలంగాణా మహిళల ఆత్మగౌరవాన్ని విదేశీ మహిళల కాళ్ళ ముందు తాకట్టు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా మహిళాలోకానికి క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ మహిళా విభాగం జిల్లా నేత ఉబ్బలపల్లి నిరోషా డిమాండ్ చేశారు. అందాల పోటీలకు వచ్చిన సుందరీమణుల కాళ్ళను తెలంగాణా మహిళలతో కడిగించిన రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని కోరుతూ శుక్రవారం నిరోషా ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫార్ములా వన్ కార్ రేసింగులు నిర్వహించి తెలంగాణా ఖ్యాతి విశ్వవ్యాప్తం చేసిన కేటీఆర్ వంటి వారిపై కుట్రపూరిత కేసులు పెడుతున్న ప్రభుత్వం అందాల పోటీల పేరుతో తెలంగాణా పరువు ప్రతిష్టలు మంట గలుపుతోందని విమర్శించారు. బ్రిటిష్ కాలం నాటి బానిసత్వపు పాలనను మళ్ళీ పునరావృతం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి సరికాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అప్పుల్లో ఉందని చెప్పుకుంటున్న సీఎం హంగు ఆర్భాటాలతో అందాల పోటీలు నిర్వహించడానికి ఉత్సాహం చూపడం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో మర్రి ప్రకాశ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి**

**ఖమ్మం జిల్లా కోర్టులో పోస్టర్ ఆవిష్కరణ**

**పాల్గొన్న పలువురి ఐఎంఎల్ఏ సభ్యులు, లాయర్లు**




ఖమ్మం లీగల్,16 మే (కెరటం న్యూస్): త్వరలో జరగబోయే తెలంగాణ స్టేట్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో పోటీ చేయనున్న సీనియర్ అడ్వకేట్ మర్రి ప్రకాశ్ ను అత్యధిక మెజారిటీ గెలిపించాలని, దళిత, బహుజన న్యాయవాదులంతా మద్దతు తెలిపి స్టేట్ బార్ అసోసియేషన్ లో మాలల గొంతుక వినిపించాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి కోరారు. ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో పోటీ చేయనున్న సీనియర్ అడ్వకేట్ మర్రి ప్రకాశ్ కు మద్దతుగా ఖమ్మం కోర్టు ప్రాంగణంలో పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం తాళ్లపల్లి రవి మాట్లాడుతూ... మాలల గొంతుక బార్ అసోసియేషన్ లో వినిపించేందుకు ఎన్నికలలో పోటీ చేయనున్న మర్రి ప్రకాశ్ ను ప్రత్యేకంగా అభినందించారు. మాలల హక్కులను కాపాడుకునేందుకు ముందడుగు పడడం శుభపరిణామమన్నారు. మర్రి ప్రకాశ్ కు దళిత, బహుజన వాదులంతా మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. నేటి ఆధునిక సమాజంలోనూ దళిత బహుజనులు అన్ని రంగాల్లో అణచివేతకు గురవుతూనే ఉన్నారని, ఆ సంకెళ్లను తెంపుకుని ఎంతో ప్రతిష్టాత్మకమైన తెలంగాణ స్టేట్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో పోటీ చేయనున్న మర్రి ప్రకాశ్ కు రాష్ట్రంలో ఉన్న దళిత, బహుజన న్యాయవాదులు మద్దతుగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, రైట్ ఛాయిస్ ఐ ఏ ఎస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్, వైబ్రట్ ఆఫ్ కలాం అధ్యక్షులు విజయ్ కలాం, ఇండియన్ మాల మాల లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల ఆనంద్ బార్ కౌన్సిల్ అభ్యర్థి మర్రి ప్రకాష్, మాలమహానాడు నాయకులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం



ఖమ్మం/బోనకల్,16 మే (కెరటం న్యూస్): భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరించినట్లు తహశీల్దార్ ఏ. పున్నం చందర్ అన్నారు. మంగళవారం బోనకల్ మండలం గోవిందాపురం(ఏ) గ్రామంలో తహసీల్దార్ రెవెన్యూ సదస్సు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా గోవిందాపురం(ఏ) గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 52 దరఖాస్తులను అధికారులు స్వీకరించి, రశీదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శర్మ, బోనకల్ మండల ఆర్ఐ మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



హైదరాబాద్ బ్యూరో,16 మే (కెరటం న్యూస్): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు ప్రణతి-వినీత్ లకు తన ఆశీస్సులు అందజేశారు.పలుగుల శ్రీనివాస్-సబిత దంపతుల ఏకైక కూతురు ప్రణతి పెళ్లి మాడిచెట్టి రవీందర్ -వాణి దంపతుల ప్రథమ కుమారుడు వినీత్ తో కూకట్ పల్లి 'వై'జంక్షన్ సమీపాన ఉన్న నైన కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,ఆకుల రజిత్ కుమార్, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్,భేతి శ్రీధర్ తదితరులతో కలిసి హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం నిబంధనలు సడలించాలి



ఏన్కూరు,16 మే (కెరటం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం నిభందనలు సడలించాలి అని, రాజకీయ వివక్ష లేకుండా అర్హులు అందరికీ ఇళ్ళు మంజూరు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం ఏన్కూరు ప్రజా సంఘాల కార్యాలయం లో గుండా సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో రాంబాబు, బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం లో 400 నుంచి 600 చదరపు అడుగులు 60 గంజాల స్థలం విస్తీర్ణంలో ఇళ్లు నిర్మాణం చేయాలనే నిభందనలు సడలించి 800 అడుగులు,75 గజాల స్థలం విస్తీర్ణం లో నిర్మాణం కు అవకాశం ఇవ్వాలని కోరారు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు లో రాజకీయ వివక్ష లేకుండా అర్హులు అందరికీ మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అకాల వర్షాలు కురిసి రైతులు అగచాట్లు వర్ణనాతీతం అన్నారు, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు, రైతు భరోసా, రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకలు పెంపకం దారులు సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతి బోయిన నాగేశ్వరరావు, మహిళా రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ బొంతు సమత,రైతు సంఘం మండల అధ్యక్షులు తమ్మినేని వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్,సిఐటియు జిల్లా నాయకులు బుచ్చాల వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు నండూరి శ్రీనివాసరావు ,కంట్రాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేద మృతి



వరంగల్,16 మే (కెరటం న్యూస్): వర్ధన్నపేట నియోజకవర్గం హాసన్ పర్తి మండలం అర్వపల్లి గ్రామంలో పశువులనే ఆధారంగా జీవనం గడుపుతున్న. అర్వపల్లికి చెందిన మేడిపల్లి రఘు s/0 కుమారస్వామి రఘు కూలి పని చేసుకుంటూ నాలుగు పాడి గేదెలను పెంచుకుంటూ జీవన ఉపాధి కొనసాగిస్తున్నాడు. రోజువారీ క్రమంగా పశువులను మేత కోసం బహిర్ భూమికి తీసుకెళ్లగా ప్రమాదవశాత్తు దగ్గర్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ సమీపంలో గడ్డీ మేయడానికి వెళ్లిన గేదె ఎర్త్ వైర్ తగలడంతో అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. రఘు కుటుంబం పాడి గేదె చనిపోయిన వార్త వినగానే రఘు కుటుంబస్తులు కన్నీరు మున్నీరు గా విలపించారు. పాడి గేద సుమారుగా రోజుకు ఆరు లీటర్ల చొప్పున పాలు ఇస్తూ ఉండేది. సుమారుగా దాని ధర లక్ష రూపాయలు ఉంటుందని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు వాపోయారు.

# సినిమా న్యూస్

## ఓటీటీలోకి వచ్చేసిన 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'



విజయశాంతి, కల్యాణ్‌రామ్ తల్లీకొడుకులుగా నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ అర్జున్ సన్నాఫ్ వైజయంతి . ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఇటీవల విడుదలైన ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగులోనూ అందుబాటులోకి వచ్చింది.

కథేంటంటే..: వైజయంతి (విజయశాంతి) విధి నిర్వహణలో రాజీపడని పోలీస్ అధికారి. తన కొడుకు అర్జున్ విశ్వనాథ్ (కల్యాణ్‌రామ్) కూడా తనలాగే ఐపీఎస్ కావాలనేది ఆమె కల. తల్లిని ప్రాణప్రదంగా భావించే అర్జున్ కూడా ఆ ప్రయత్నాల్లోనే ఉంటాడు. కానీ, ఇంతలో చోటుచేసుకున్న తండ్రి మరణం అర్జున్ జీవితాన్ని మలుపు తిప్పుతుంది. చేతులకి సంకెళ్లు పడతాయి. ఆ తర్వాత పరిణామాలు అతడిని గ్యాంగ్‌స్టర్‌ని చేసేస్తాయి. ప్రైవేటు సైన్యం ఏర్పాటుచేసుకుని వైజాగ్‌ని శాసిస్తుంటాడు అర్జున్. తాను కన్న కలలకి భిన్నంగా అర్జున్ జీవిత ప్రయాణం సాగడం చూసి తల్లి వైజయంతి జీర్ణించుకోలేదు. అలా ఇద్దరి మధ్య దూరం పెరుగుతుంది. పోలీస్ విధుల నుంచి దూరమై, విశ్రాంత జీవితాన్ని గడుపుతున్న వైజయంతి ప్రాణాలకి ముప్పు పొంచి ఉంటుంది. ఇంతకీ వైజయంతిని వెంటాడుతున్నది ఎవరు? ఆ విషయం తెలిశాక అర్జున్ ఏం చేశాడు? తన తల్లి ప్రాణాల్ని కాపాడటం కోసం ఎంత దూరం వెళ్లాడనే విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే



## సినిమాల్లోకి వస్తానంటే ఇంట్లోవాళ్లు అంగీకరించలేదు: బుచ్చిబాబు



'ఉప్పెన'తో తొలి ప్రయత్నంలోనే దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు బుచ్చిబాబు . ప్రస్తుతం ఆయన 'పెద్ది' కోసం వర్క్ చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బుచ్చిబాబు.. తన సినీ కెరీర్ గురించి ఆసక్తికర విషయాలను బయటపెట్టారు. తాను సినిమాల్లోకి అడుగుపెట్టాలనుకున్నప్పుడు కుటుంబసభ్యుల నుంచి మద్దతు రాలేదని చెప్పారు. వారి కోసమే తాను ఎంబీఏలో చేరానని తెలిపారు.

"మొదటినుంచి నాకు సినిమాలంటే ఎంతో ఇష్టం. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాలని ఎంతో ఆశగా ఉండేది. కానీ ఇంట్లో వాళ్లు మాత్రం అందుకు అంగీకారం తెలపలేదు. బాగా చదువుకొని జీవితంలో సెటిల్ అయితే చూడాలనుకున్నారు. నా సోదరి ప్లాస్టిక్ సర్జన్. వాళ్లను నొప్పించడం ఇష్టం లేక హైదరాబాద్‌లోని ఒక కాలేజ్‌లో ఎంబీఏ కోసం చేరా. మధ్యాహ్నం వరకూ క్లాసులు వినేవాడిని. ఆ తర్వాత నుంచి నా అభిరుచిపై దృష్టిపెట్టేవాడిని. దర్శకుడు సుకుమార్ వద్ద వర్క్ చేశా. ఆయన తెరకెక్కించిన '100% లవ్', 'ఆర్య 2', 'రంగస్థలం' చిత్రాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశా" అని ఆయన వివరించారు.

అనంతరం ఆయన 'పెద్ది' గురించి మాట్లాడారు. "విజయనగరం, ముఖ్యంగా ఉత్తరాంధ్ర నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది. క్రికెట్ కేవలం బ్యాక్‌డ్రాప్ మాత్రమే. ఈ కథలో ఎమోషన్ ఎంతో ముఖ్యం. కొన్నేళ్ల క్రితమే ఈ కథ సిద్ధం చేసుకున్నా. రామ్‌చరణ్ ఈ మూవీ కోసం ఎంతో శ్రమిస్తున్నారు. లుక్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రెహమాన్ సైతం ఒక్కో పాటకు 20 నుంచి 30 ఆప్షన్స్ మాకు ఇస్తున్నారు" అని చెప్పారు.

## 'రామాయణ'లో కాజల్..

బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్ , నటి సాయిపల్లవి జంటగా నటిస్తోన్న చిత్రం 'రామాయణ' . బాలీవుడ్ దర్శకుడు నితేశ్ తివారీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్‌గా మారింది. నటి కాజల్ అగర్వాల్ ఈ ప్రాజెక్ట్‌లో భాగమైనట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె రావణాసురుడి సతీమణి మండోదరి పాత్రలో కనిపించనున్నారని టాక్. ఈ విషయంపై ఇప్పటికే టీమ్ సంప్రదించిందని.. ఆమె సుముఖత వ్యక్తం చేశారని తెలుస్తోంది.

అంతేకాకుండా గత వారం లుక్ టెస్ట్ కూడా జరిగిందని ఆంగ్ల వెబ్‌సైట్స్‌లో వార్తలు ప్రచురితమయ్యాయి. ఒకవేళ అదే కనుక నిజమైతే కన్నడ నటుడు యశ్‌కు జంటగా కాజల్‌ను ఈ సినిమాలో చూడొచ్చు. యశ్ ఇందులో రావణాసురుడిగా నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల ఆయన షూట్‌లో భాగమైనట్లు వార్తలు వచ్చాయి.

దర్శకుడిగా నితేశ్ తివారీకి బాలీవుడ్‌లో మంచి పేరు ఉంది. 'దంగల్', 'ఛిఛోరే', 'బవాల్' వంటి చిత్రాలను ఆయన తెరకెక్కించారు. ఆయన నుంచి వస్తోన్న చిత్రం కావడంతో 'రామాయణ'పై సినీప్రియుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమా నుంచి అప్‌డేట్‌లను తెలుసుకోవాలని వారు ఎదురుచూస్తున్నారు. అయితే టీమ్ మాత్రం సినిమాకు సంబంధించిన విషయాలను ఎక్కడా రివీల్ చేయడం లేదు. యశ్ ఈ చిత్రానికి నిర్మాతగానూ వర్క్ చేస్తున్నారు. దీనిని రెండు భాగాలుగా ప్రేక్షకులకు అందించనున్నారు. ఇదే విషయాన్ని ఈ సినిమా నిర్మాతల్లో ఒకరైన నమిత్ మల్హోత్రా చెప్పారు.

"5000 సంవత్సరాలకు పైగా కోట్లాది హృదయాలను పాలిస్తున్న ఈ ఇతిహాసాన్ని తెర పైకి తీసుకురావడానికి దశాబ్దం నుంచి అన్వేషణ ప్రారంభించాం. మా చిత్రబృందం ఈ చిత్రం కోసం విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తూనే ఉంది. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగాన్ని విడుదల చేయబోతున్నామ"ని గతంలో ఆయన ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

## రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు వేచి చూస్తున్నా..: ఎన్టీఆర్

హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కీలక పాత్రల్లో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'వార్2'. అయాన్ ముఖర్జీ దర్శకుడు. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని యశ్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది. కియారా అద్వాణీ కథానాయిక. ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్‌ల కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని మే 20న సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు హృతిక్ రోషన్ తెలిపారు. దీనిపై తాజాగా ఎన్టీఆర్ స్పందించారు.



సర్‌ప్రైజ్ కోసం తాను ఎదురుచూస్తున్నానని అన్నారు. అంతేకాకుండా 'కబీర్.. నిన్ను వేటాడి నీకు ప్రత్యేక బహుమతి ఇచ్చేందుకు వేచి చూస్తున్నా" అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఎన్టీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని మే 20న 'వార్ 2' టీజర్ విడుదల చేసే అవకాశం ఉందని సినీ ప్రియులు భావిస్తున్నారు.

ఆగస్టు 14న 'వార్2' ను విడుదల చేయనున్నట్లు ఇప్పటికే చిత్ర బృందం ప్రకటించింది. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన చిత్రం 'వార్'. ఈ స్పై థ్రిల్లర్ సూపర్ సక్సెస్ సాధించి బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న చిత్రమే 'వార్2' . ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటించనున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వచ్చాయి.

## ఆల్కహాల్ బ్రాండ్‌కి ప్రమోషన్.. పద్మ భూషణ్ తిరిగి ఇవ్వాలంటూ బాలకృష్ణపై ట్రోలింగ్

టాలీవుడ్ నటుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇటీవల పద్మ భూషణ్ పురస్కారాన్ని అందుకున్న విషయం తెలిసిందే. తెలుగు సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు గాను ఈ పురస్కారాన్ని అందుకున్నాడు బాలయ్య. అయితే దేశంలోనే మూడవ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న బాలకృష్ణ, తాజాగా ఒక మద్యం కంపెనీకి సంబంధించి ప్రకటనలో నటించడం సోషల్ మీడియాలో విమర్శలకు దారితీసింది. మ్యాన్షన్ హౌస్ సరోగేట్ అడ్వర్టైజింగ్‌లో నటించిన బాలయ్య.. అందులో మ్యాన్షన్ హౌస్ వాటర్‌ని ప్రమోట్ చేసినట్లు కనిపించాడు.

అయితే బాలయ్య ఫేవరెట్ బ్రాండ్ మ్యాన్షన్ హౌస్ అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే ఆ విషయాన్ని బాలయ్య చాలాసార్లు ప్రకటించాడు. అయితే ఇప్పుడు ఏకంగా ఆ బ్రాండ్‌కే ప్రమోషన్ చేస్తుండటంతో బాలయ్యపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గౌరవ ప్రదమైన శాసనసభ్యుడి పదవిలో ఉండడంతో పాటు పద్మ భూషణ్ పురస్కారాన్ని అందుకున్న బాలయ్య.. యువతను చెడగొట్టేలా ఇలా ఆల్కహాల్ బ్రాండ్‌ని ప్రమోషన్ చేస్తున్నాడని.. అతడికి పద్మ భూషణ్ మీదా ఏమాత్రం గౌరవం ఉన్నా తిరిగి ఇచ్చేయాలంటూ అభిమానులు డిమాండ్ చేస్తున్నారు.

ఇంతకుముందు సూపర్ స్టార్ మహేశ్ బాబు కూడా ఇలాగే McDowell%'s No.1 అనే బ్రాండ్‌కి ప్రమోషన్ చేయగా.. అతడిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో మధ్యలోనే ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నాడు.

"సరోగేట్ అడ్వర్టైజింగ్" అంటే చట్టపరంగా నేరుగా ప్రకటనలు వేయడానికి అనుమతి లేని ఉత్పత్తులను (ఉదాహరణకు మద్యం, పొగాకు) పరోక్షంగా వేరే ఉత్పత్తుల (ఉదాహరణకు సోడా, వాటర్ బాటిల్, మ్యూజిక్ సీడీలు) ప్రకటనల ద్వారా ప్రోత్సహించడం. ఒక బ్రాండ్ పేరును లేదా లోగోను వేరే ఉత్పత్తికి ఉపయోగించి, అసలు ఉత్పత్తిని వినియోగదారుల మనస్సులో నిలిచేలా చేయడం దీని ముఖ్య ఉద్దేశం.

